# "స్నేహితం"



– ఇమంది రామారావు

రాజు పరిస్థితి అర్థమైంది. ప్రసాద్ దీర్ఘంగా నిట్టూర్చాడు.

రాజు ప్రసాద్‌లు శరీరాలు వేరయినా ప్రాణమొకటే! నలభై సంవత్సరాలు స్నేహం వారిది. ఈ స్నేహంలో ఎన్నో సార్లు కొట్టుకున్నారు... తిట్టుకున్నారు. ఇక నీ మొహం చూడననుకున్నారు. మళ్ళీ గంట గడవకముందే కలిసిపోయే వారు.

రాజు జీవితంలో మిగిలిన వెలుగు కిరణం ప్రసాద్. ప్రసాద్ కనిపిస్తే ప్రపంచం కనిపించదు.

కాని ఈ రోజు రాజు ప్రపంచం వేరు. రాజు మనసు వేరు. రాజు ఆలోచన వేరు. రాజు ఆశ వేరు. రాజు శ్వాస వేరు.

రాజు జీవితంలో ఊహించని పరిణామం సత్యవాణి!

సత్యవాణితో చిత్రంగా పరిచయమైంది. సత్యవాణి జ్ఞాపకాలు తలచుకున్నపుడల్లా రాజు మనసు గాల్లో తేలిపోతుంది. తీయగా అయిపోతుంది.

గతం రాజు స్మృతి పథంలో మెదిలింది.

★ ★ ★

రాజు డిగ్రీ పూర్తయ్యేక వేసవి శెలవులు రాజమండ్రిలో గడపాలని వెళ్ళాడు. అక్కడ అమ్ములమ్మ అనే సాహితీ బాంధవి వుండేది. ఆధ్యాత్మిక రచనలు ఎక్కువగా చేస్తుండేది. రాజు రచనలు మెచ్చుకుంటూ ఎంకరేజ్ చేస్తుండేది. ఏదో బిజినెస్ చేస్తున్న భర్త. ఎంచక్కని పిల్లలూ... ఎప్పుడూ.... హాయిగా తీయగా ప్రశాంతంగా సాగిపోయే 'శాంతి నివాసం'లా వుంటుందా ఇల్లు.

అన్నిటికంటె ముఖ్యంగా గోదావరి తీరంలో 'శాంతి నివాసం' వుండటం..... మేడెక్కి చూస్తే.... సంధ్యారుణకాంతులు గోదావరి మీద పడుతూవుంటే.... చల్లని గాలి మనసును చక్కిలిగింతలు పెడుతూ వుంటే.... అలా ఎంతసేపైనా వుండిపోవాలనిపిస్తుంది.

రాజు డాబా మీద కూర్చుని గోదావరి సోయగాలు గమనిస్తున్నాడు.

"గోదావరి అంటే మీకంత ఇష్టమా?" తీయగా వినిపించిందో గొంతు.

వెనక్కి తిరిగి చూశాడు రాజు.

చందనం రంగు చీరలో వుంది. పొడుగాటి జడ.... జడనిండా మల్లెపూలు..... ముత్యాల ముగ్గు చిత్రంలో బాపు తీర్చి దిద్దిన 'సంగీత'లా ముద్దుగా బొద్దుగా వుంది. చూపు మరల్చలేకపోయాడు.

"మీరు?"

"అమ్ములమ్మ గారింట్లోనే పక్క పోర్షన్‌లో వుంటున్నాను. మీరు అమ్ములమ్మ గారికి రాసే ఉత్తరాలు చదివి వినిపించేవారు. చెప్పద్దూ.... ఒక్కోసారి.... మీ ఉత్తరాలు దొంగిలించి మరీ చదివేదాన్ని. మీలో చక్కని భావుకత్వం వుంది. లెటర్లో సందర్భోచితంగా కోట్ చేసిన కవితలు నా మనసుకు హత్తుకొనేవి. ముఖ్యంగా మీరు జీవితం గురించి రాసిన కవిత ఎన్నిసార్లు చదువుకున్నానో.... ఏదీ.... ఏదైనా మంచి ప్రేమ కవిత చెప్పండి!" అంటూ చనువుగా ముందుకొచ్చింది.

క్షణం విస్మయంగా చూశాడు.

ఆమె సన్నగా నవ్వింది. అలా నవ్వినపుడు... వెన్నెల్లా.... హాయిగా అనిపించింది. నవ్వులో ఇంత గొప్ప అందముందా అనిపించింది.

"మీరు?" మూగవారా అన్నట్లు సైగచేసి కిసుక్కున నవ్వింది.

నేను తల అడ్డంగా వూపాను.

"హమ్మయ్య రక్షించారు. మీరు మాట్లాడగలరు. అయితే మాట్లాడండి. కాదు కవిత చెప్పండి.. అదీ.... ప్రేమ కవిత!" అంటూ మరోసారి గుర్తు చేసింది. పెదవుల్ని అందంగా తడుపుకొంటూ.

తడి ఆరని పెదవులు భలే ముద్దొస్తున్నాయి. భగవంతుడు ఎందుకింత పక్షపాతం చూపిస్తాడో అర్థం కాదనిపించింది. సృష్టిలో వున్న అందాలన్నీ సత్యవాణిలో వెదుక్కోవచ్చు. చూడచ్చు. దీర్ఘంగా నిట్టూర్చాడు రాజు.

"ఇలా మాటామంతీ లేకుండా ఎంతసేపు నిలబడతారు. మీ ఉత్తరాల్లో సౌందర్యారాధన ఎంతో కనిపిస్తుంది. ఎదురుగా ఇంత సౌందర్యరాశిని పెట్టుకొని మౌనంగా వుండటం పనిష్మెంట్ కదూ?" అంది హస్కీగా. ఆ గొంతులో గమ్మత్తైన మత్తు!....

గొంతులో సరిగమలు చోటుచేసుకుంటాయంటే ఇదేనేమో. ఎంత మధురంగా మాట్లాడుతోంది. తీయగా మాట్లాడ్డం అంటే ఇదేనేమో.

"మీ పేరు రాజు అని నాకు తెలుసు. మరి నా పేరు సత్యవాణి అని మీకు తెలియాలి కదా?" తానే కల్పించుకొంటూ మాట్లాడింది. కళ్ళు పెద్దవి చేసినపుడు మరీ అందంగా వుంది.

"మీరేం చేస్తుంటారు?" చొరవ చేసుకొని అడిగాడు రాజు.

"ఇంతవరకూ ఏం చేయలేదు. ఇకముందే ఏమైనా చేయాలనిపిస్తుంది!" అంది కవ్వింపుగా.

"ఏదైనా ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నారా?" అమాయకంగా అడిగాడు రాజు.

"ట్యూబ్‌లైటు!" సన్నగా నవ్వుకుంది.

"ఏవయ్యింది?"

"పిచ్చెక్కుతుంది. నేనడిగిందానికి సమాధానం చెప్పండి. సే య్యస్ ఆర్ నో" సీరియస్‌గా అంది.

"అడగండి!"

"ప్రేమ కవిత చెప్పండి. చెప్పలేరా? పోనీ నేను చెప్పనా?" అంది చిటికవేసి హుషారుగా.

"చెప్పండి!" అన్నాడు రాజు.

"చెప్పనా...... భూమీ... ఆకాశం...
సూర్యుడు..... చంద్రుడు
ఆత్మా..... శరీరం
నువ్వూ.... నేనూ.. చాలా, ఇంకా
చెప్పాలా?" అంది జలపాతంలా నవ్వుతూ.... అలా నవ్వుతున్నపుడు ఎంతటి ప్రవరాఖ్యుడికైనా పిచ్చెక్కాల్సిందే!..... రాజుకి బుర్ర పనిచెయ్యడం మానేసింది.

సత్యవాణి ఎందుకీ కవిత చెప్పింది? తనను ప్రేమిస్తుందా?

తనను టెస్ట్ చేయడం కోసం ఇలా చిన్న ట్రయలేసిందా? ఆలోచనలో పడ్డాడు రాజు.

"ఐ లైక్ యూ రాజూ! అయ్' అంటూ అసంపూర్ణంగా వాక్యాన్ని వదిలేసి పరుగులాంటి నడకతో పారిపోయింది సత్యవాణి దుడుకు గోదారిలా....

★ ★ ★

అలా పరిచయమైన సత్యవాణి ఆరోప్రాణంగా మారిపోయింది. అయితే విధి ఇద్దర్నీ విడదీసింది. రాజు వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకొని మరోవూర్లో వుండటం. సత్యవాణి ఒకింటిదై విశాఖపట్నం కాపురానికి వెళ్ళిపోవడం జరిగింది. విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరూ పావులుగా మిగిలిపోయారు. సత్యవాణి భర్త పోయాడు. రాజు భార్య పోయింది. ఒకరోజు విశాఖపట్నం బీచ్‌లో కలుసుకున్నారు. పాతికేళ్ళ తర్వాత.... ఒకర్నొకరు గుర్తు పట్టలేనంతగా మారిపోయారు.

"రాజూ.... నువ్వు... నువ్వీ వూర్లో వుంటున్నావా?" ఆనందం. ఆశ్చర్యం కలబోసిన స్వరంతో అడిగింది. రాజు పరిస్థితీ అదే. ఇద్దరూ తమ కళ్ళను నమ్మలేకపోయారు. అయితే సత్యవాణి నుదుట బ్లాక్ స్టిక్కర్ మెరవడం చూసి సహించలేకపోయాడు. విషయం తెలుసుకొని విలవిల్లాడిపోయాడు.

"ఎందుకిలా జరిగింది?" అంటూ భోరున ఏడ్చాడు.

"వెళ్ళు రాజూ.... ఎందుకలా బాధపడతావ్. జీవితమంటే కవితలు కావు. కథలు కావు మనకిష్టమొచ్చినట్టు మలుచుకోడానికి. రిమోట్ కంట్రోల్ ఆ పైవాడి చేతులో వుంటుంది. అతగాడాడించినట్లు ఆడ్డమే మనం చేయగలిగింది. ఓ.కె. నీ లైఫ్ ఎలా వుంది? ఎంతమంది పిల్లలు?" టాపిక్ మారుస్తూ అడిగింది సత్యవాణి.

రాజు చెప్పేడు.


ఉవ్వెత్తున ఎగసి విరిగిపడిన కెరటాలు నిలువునా ముంచేసినట్టు ఫీలయ్యింది.

రాజు ఒంటరివాడా?.... ఎలా బతుకుతున్నాడో? తోడులేని జీవితం ఒక జీవితమా? తనకంటే అనాధ శరణాలయం వుంది. అక్కడ ఏజ్డ్ హోమ్ ప్రస్తుతానికి నడిపిస్తుంది. నలుగురయిదుగురు అనాధలున్నారు. అందర్నీ స్వంతబిడ్డల్లా చూసుకుంటుంది. అలా చూసుకోవడంలోనే తనక్కావలసినంత తృప్తి వుంది. నిశ్చింతగా, ప్రశాంతంగా బ్రతుకుతోంది. రాజు ఎదురవ్వడం ఉరుములు మెరుపులు లేని జడివానలా అనిపించింది. అతడి బ్రతుకు నడి సముద్రంలో చుక్కాని లేని నావలా అనిపించింది.

ఇద్దరి మధ్య భయంకరమైన మౌనం.

"ఏదైనా మాట్లాడు రాజు....." అంది తనే కదిలిస్తూ.

"నాకు మాట్లాడ్డం చేతకాదు వాణీ.... ఒకటీ అలా మాట్లాడాలనుకున్నా... ఆ మాట్లాడే సమయంలో నిన్ను చూసే అదృష్టాన్ని



మిస్సవుతున్నాననే బాధే ఎక్కువగా వుంటుంది. నువ్వు పసిపాపలా కిలకిలా నవ్వుతూ ముద్దు ముద్దుగా మాట్లాడుతూ వుంటే ఎంతసేపు వింటున్నా పొద్దు తెలియదు. నా దృష్టిలో స్వర్గమంటే ఇంకెక్కడో లేదు. ఇదే! అది అనుభవించినవారికే తెలుస్తుంది!" అన్నాడు రెప్పార్పకుండా చూస్తూ....

"నువ్వు మారలేదు రాజా!"

"ఈ జన్మకింతే!"

"మళ్ళీ జన్మ ఎత్తాలనుందా?"

"నీకోసం ఎన్ని జన్మలన్నా ఎత్తుతాను!"

"అపుడు నన్ను పోల్చుకోవడమెలా?"

"మెర్క్యూరీ లైట్ల వెలుతురుతో మెరిసే నీ కాంతివంతమైన నీ కళ్ళు.... చందమామతో పోటీపడే అందమైన ముఖం..... నీ పెదవులమీద వెన్నెలతో పోటీపడుతూ విరిసే చిరునవ్వు.... సన్నని నీ నడుం హంసకి నడకలు నేర్పే నీ మత్తైన గమ్మత్తైన నడక. ఒకటేమిటి.... నఖశిఖ పర్యంతం దేన్ని చూసినా నీ ప్రత్యేకత తెలుస్తుంది. నేను పసిగట్టగలను" అన్నాడు రాజు దర్పంగా.

"గుడ్.... ఈ మూడ్‌లోనే వుండు. బీ హేపీ... జీవితంలో పోగొట్టుకున్నవి తిరిగిపొందలేం. పొందలేకపోయామే అన్న నిరాశ జీవితాన్ని మరింత చీకటిమయం చేస్తుందేగాని వెలుతురు నింపదు. అందుకే ప్రతి మనిషి జీవితానికి రేపటిమీద ఆశ మార్గదర్శకమౌతుంది. గో ఎహెడ్. బెస్టాఫ్‌లక్!" అంటూ షేక్‌హేండ్ ఇచ్చింది. ఆ చేతి స్పర్శలో అవ్యక్తమైన ఆనందం.... అనూహ్యమైన అనుభూతి!

"వాణీ! నేనో మాటడుగుతాను. నువ్వేమీ అనుకోవుగా!"

"అనుకోడానికి నువు పరాయివాడివి కావుగా!"

"ప్రాణమున్నంతవరకు నేను నీతోనే వుండాలని నిర్ణయించుకున్నాను. అయ్ లైక్ యూ సోమచ్... అయ్ లవ్ యూ మోర్ దెన్ మై లైఫ్!" అన్నాడు. ఆ మాటలు నాభిలోంచి వచ్చాయి.

"ఐ టూ రాజు..."

"రియల్లీ?"

"ప్రామిస్‌లు చేయడం నాకిష్టముండదని నీకు తెలుసుగా?"

"అయితే... నువ్వు నన్ను?"

"స్టిల్ అయ్ లైక్‌యూ సోమచ్.. అయ్ లవ్ యూ సోమచ్!" అంది.. ఆర్ద్రత నిండిన స్వరంతో.

అంతే! పసిపిల్లాడిలా సత్యవాణి గుండెలమీద వాలిపోయాడు. భోరున ఏడ్చేశాడు. సత్యవాణి పరిస్థితి కూడా అదే... ఏవేవో మాట్లాడుకున్నారు. సముద్రుడి ఘోషని... మించిపోయింది వారి రెండు ఆత్మల ఘోష.

★ ★ ★

"రాజా బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకుంటున్నావా?" సీరియస్‌గా అడిగాడు ప్రసాద్.

"ఆలోచించిన తర్వాత తీసుకున్నాకే నిర్ణయాలవుతాయిరా. వాణి లేకుండా నేను బ్రతకలేను. నేను లేకుండా వాణి బ్రతకదు. కలసి ఒకరికొకరు తోడుగా నీడగా బ్రతకాలనుకోవడంలో తప్పేముంది!" ఎదురు ప్రశ్న వేశాడు రాజు.

"ఈ సమాజం గురించి ఆలోచించావా? మళ్ళీ ప్రసాద్ అడిగాడు.

"ఎవరు ఈ సమాజం? ఏం చేస్తుందిరా ఈ సమాజం? భయపడేవాడ్ని మరింత భయపెడుతుంది. ఎదురుతిరిగే వాడ్ని చూసి అదిరిపడి ఆమడదూరం పారిపోతుంది. అయినా ఈ సమాజం గురించి నేనెందుకాలోచించాలి?" స్థిరస్వరంతో అన్నాడు రాజు.

"ఈ సమాజంతో కలిసి బతుకుతున్నాం కాబట్టి!"

"అంటే కట్టుబాటుని గురించి నువ్వు మాట్లాడుతున్నావా?"

"అలా ఎందుకనుకోవాలి? ప్రతి మనిషి జీవితంలోనూ ఓ కమిట్‌మెంటుంటుందని ఎందుకనుకోకూడదు?"

"మనిషి జీవితానికి కమిట్‌మెంట్ కావాలనుకుంటే.... సత్యవాణి నా కమిట్‌మెంట్! వాణితో సహజీవనం నా కమిట్‌మెంట్! నేను ముందు పోతే హేపీ.... లేదా.. తను... తనులేని ప్రపంచం నాకు ప్రపంచం కాదురా... స్మశానంతో సమానం!"

"ఎగ్జయిట్ అవ్వకురా. ఒకసారి ఆలోచించుకోమని చెప్పాను. ఓ.కె., ఓ.కె. నలభై ఏళ్ళుగా స్నేహితులం. మనకిపుడు అర్థశతాబ్దం దాటిపోయింది. ఆరో దశకంలోకి అడుగుపెట్టాం. మనం మహా బతికితే మరో పదేళ్ళు. ఈమాత్రం దానికి మనమధ్య అభిప్రాయభేదాలెందుకూ? అదే నీ నిర్ణయం అన్నపుడు కాదనగలవారెవరు? గో ఎహెడ్" ప్రసాద్ అన్నాడు.

"ప్రసాద్ చాలా.... ఈ లోకమంతా ఎదురుతిరిగినా నేను బాధపడను. అయ్ డోంట్ కేర్. నువ్వు ఒక్కడివి నన్ను సపోర్ట్ చేస్తే! హిమాలయాల్ని అధిరోహించినంత హేపీగా ఫీలవుతాను. థాంక్యూ ప్రసాద్. థాంక్యూ సోమచ్!" ఆనందంతో తబ్బిబ్బయిపోతూ గాఢంగా హత్తుకున్నాడు.

నలభైఏళ్ళ స్నేహావళి లయబద్ధంగా వినిపించసాగింది.

★ ★ ★

రాజు సత్యవాణి దగ్గరికి బయలుదేరాడు.

పేరుకి ఆశ్రమం అయినా ప్రశాంత వాతావరణంతో కళకళ్లాడుతూ వుంది. అక్కడున్నవారంతా హేపీగా వున్నారు. వారి మొహాల్లో చీకూ చింతా ఏ కోశాన కనిపించడం లేదు.

సత్యవాణి అందంగా సింగారించుకుంది. పాతికేళ్ళ క్రితం... రాజమండ్రి.... గోదావరి తీరం... శాంతినివాసంలో మొట్టమొదటిసారి చూసినపుడు ఎలా వుందో అలాగే వుంది.

## మళ్ళీ అదే బాటలో మహిమా



అజయ్ దేవగన్, మహిమా చౌదరిల మధ్య జరిగే రహస్య ప్రేమాయణాన్ని కాజోల్ అడ్డుకుని అజయ్‌ను తనదారిలోకి తెచ్చుకో గలిగింది. అజయ్ దేవగన్ కాజోల్‌కు భయపడి మహిమాతో నటించ వలసిన సినిమాను కూడా వదులుకున్నాడు. కానీ మహిమా చౌదరి అజయ్ మీద తనకున్న ప్రేమను ఇంకా తలుచుకుని ఆనందిస్తోంది. 'రహె నా రహె హమ్'లో హీరోగా అజయ్ తప్పుకున్నా కూడా మహిమా అజయ్ దేవగన్ తనతో నటిస్తాడని ఆశపడుతోంది!

చందనం రంగు చీర... జడలో పూలు... నుదుట పింక్ కలర్ స్టిక్కర్. పెదవుల మీద సమ్మోహనమైన చిరునవ్వు.

"వాణీ... నువ్వీరోజు చాలా అందంగా వున్నావు" అన్నాడు రాజు తన్మయత్వంతో.

"నువ్వు మాత్రం.... బంగారు తండ్రిలా లేవూ?" ఎదురు ప్రశ్నవేసింది మురిపెంగా...

ఆశ్రమంలో వున్న వారందర్ని పేరు పేరున పరిచయం చేసింది. రాజుని అందరూ హేపీగా రిసీవ్ చేసుకున్నారు. వారి ముఖాల్లో ఓ యజమానిని చూస్తున్న భావన విస్ఫుటంగా కనిపించింది.

వాణి అనాథ బాలలుండే గదికేసి నడిచింది. రాజుని చెయ్యిపుచ్చుకొని ఉత్సాహంగా తీసుకెళ్ళింది.

గుసగుసలు ప్రారంభమయ్యాయి.

"వాణమ్మ ఎందుకిలా చేసింది?" ఓ ముసలి వాడు గొణిగాడు.

మరొకడు చివాల్న తల తిప్పిచూసి "ఏం చేసింది? అందరి జీవితాలూ మనలాగ మోడువారిపోవాలా? తనకు నచ్చినపని తను చేస్తుంది. కాదనే హక్కు ఆ భగవంతుడికీ లేదు. నువ్వు పిచ్చి పిచ్చి ఆలోచనలు మానుకొని మనస్ఫూరిగా వారిని దీవించు!" అన్నాడు గంభీరంగా వణుకుతున్న స్వరంతో.

రాజుకి అనాథ బాలలందర్నీ పరిచయం చేసింది. వాళ్ళ ముఖాలు మతాబుల్లా వెలిగిపోయాయి. రాజుకీ ఎక్కడలేని ఆనందం వచ్చి ఉక్కిరిబిక్కిరైపోతున్నాడు. రాజు ముఖంలో వింత శోభని చూసి తృప్తిగా నవ్వుకుంది. సత్యవాణి తన గదిలోకి తీసుకెళ్ళింది.

అక్కడ అన్నిమతాలకు సంబంధించిన ఫోటోలూ వున్నాయి. మదర్ థెరిస్సా మనస్ఫూర్తిగా నవ్వుతున్నట్టు కనిపించింది.

"కూర్చో రాజా! అలా దూరంగా నుంచున్నావేం?" ప్రేమగా పిలిచింది సత్యవాణి.

రాజు దగ్గరగా కూర్చున్నాడు.

"నేనడిగిందానికి సూటిగా సమాధానం చెప్తావు కదూ?"

"మనస్ఫూర్తిగా!"

"మన శరీరాలు వేరైనా ప్రాణం ఒకటే కదూ?"

"నిస్సందేహంగా!"

"నన్ను ప్రాణసమానంగా ప్రేమిస్తున్నావు కదూ?"

"ప్రాణం కన్నా మిన్నగా ప్రేమిస్తున్నాను!"

"ఇది ప్రేమించే వాళ్ళందరూ చెప్పేమాటే కదా?"

"నన్ను అందరితో సమానంగా చూస్తున్నావా?"

"లేదు రాజా. అందరికన్నా మిన్నగా చూస్తున్నాను. ఉన్నతంగా చూస్తున్నాను. నేను చెప్పింది చేస్తావా?"

"వాణీ.... నువ్వెందుకీరోజు కొత్తగా మాట్లాడుతున్నావ్?

"కొత్త జీవితాన్ని చవిచూడబోతున్నాం కదా?" అంది రాజు కళ్ళల్లోకి తీక్షణంగా చూస్తూ.

"ఆలస్యం చెయ్యకుండా నేనేం చెయ్యాలో చెప్పు."

"చెప్తాను రాజా. చెప్పే సమయం వొచ్చింది. నిన్ను ఏజ్డ్ హోమ్‌లో వున్న పెద్దలందరికీ పరిచయం చేశాను కదా... నువ్వు పెద్ద మనసు చేసుకొని నను గన్న తండ్రిలా వుంటావా?.... లేదా... అన్నెం పున్నెం ఎరగని అమాయకులైన బాలల్ని చూశావు కదా.... స్వచ్ఛమైన మంచు కడిగిన మంచి ముత్యంలా ... నా కన్నబిడ్డలా వుంటావా?... నిర్ణయం నీదే! వెంటనే చెప్పాలన్న కండిషనేం లేదు. బాగా ఆలోచించుకొని చెప్పు. బట్ ఒన్‌థింగ్. నువ్వేం చెప్పినా నేను వింటాను. ఇది నా నిర్ణయం!" అంది మృదువుగా.

రాజు క్షణం వాణి కళ్ళల్లోకి రెప్పార్పకుండా చూశాడు.

"వాణీ .... నేను చెప్పిందేదైనా వింటానన్నావు. నాకు తెలుసు. నీ మనసులో నాకున్న స్థానం అటువంటిది. కాని నా మనసులో నీకున్న స్థానం ఏదో తెలియాలిగా. నీ కళ్ళల్లోకి సూటిగా చూస్తే నోరు పెకలదు. అందుకే నా నిర్ణయాన్ని ఈ లెటర్లో వుంచాను. చదువుకో. ఎనివే... అయ్ హోప్ యూ విల్ అండర్ స్టాండ్ మీ!" అంటూ వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

సత్యవాణి లెటరు విప్పి చదవడం మొదలు పెట్టింది.

టెన్షను... ఒకటే టెన్షను... గుండె వేగం ఎక్కువైంది. సీలింగు ఫేను తిరుగుతున్నా ముఖానికి చెమట్లుపట్టాయి.

"వాణీ! నిన్ను పెళ్ళిచేసుకోవాలనుకున్నాను. తుదిశ్వాస విడిచేవరకూ నీ ఒడిలో ఒదిగిపోవాలనుకున్నాను. ఇంకా ఏవేవో అనుకున్నాను. అవన్నీ సాధారణ మనుషులు ఆలోచించే సాదాసీదా ఆలోచనలు. కాని, ఇక్కడికొచ్చాక, నిన్ను చూశాక... నువ్వో దేవతవనిపించావు. ఆ దేవత సన్నిధిని చేరుకోవవాలంటే భయం. జాగ్రద నిద్రావస్థల్ని అధిగమించి 'సుషుప్తి' అవస్థని చేరుకోవాలి. ఆ సుషుప్తి అవస్థలో జీవాత్మా పరమాత్మా ఒకటే. నేను నిన్ను చేరుకోవాలంటే ఆ 'సుషుప్తి' స్థితిలో వుండటానికే నన్ను నేను మలచుకుంటాను. ఆ మదర్ థెరిస్సా సాక్షిగా మానవతావిలువలకు మణిదీపాలుగా వెలిగిపోదాం. మలిగిపోదాం. నాకోరిక తీరుస్తావు కదూ?" ఎప్పటికి నీ ... రాజు.

సత్యవాణి లెటరు ఎన్నిసార్లు చదివిందో తెలీదు.

ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోయిన సత్యవాణి సాదరంగా రాజుని తన జీవితంలోకి ఆహ్వానించింది. ❋

